




53, 54 డివిజన్ల అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జనార్ధన్‌రెడ్డికాలనీ టిడ్కో కమ్యూనిటీ హాల్ నందు 53, 54వ డివిజన్లకు సంబంధించిన వైసిపి నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి, నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో నగర ఎంఎల్ఎ పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ 53, 54వ డివిజన్లు వైసిపికి అడ్డా అని, అలాంటి డివిజన్లను ప్రత్యేకంగా తీసుకొని ఎంతో అభివద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివద్ధి, అందిస్తున్న సంక్షేమాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్పొరేటర్లు షేక్ సఫియా బేగం, దేవరకొండ సుజాత, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్

'పునాస' మామిడికి గిరాకీ

టన్ను ధర రూ 75 వేలు - మామిడి రైతుల హర్షం

ప్రజాశక్తి-కందుకూరు

పునాస మామిడి రైతులకు సిరుల పంట పండింది. టన్ను పునాస మామిడి ధర ఆదివారం రూ. 75 వేలకు ఎగబాకింది. ఈ సీజన్లో పునాస మామిళ్లకు ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి. ఉద్యానవన శాఖ కందుకూరు సబ్ డివిజన్‌లోని ఉలవపాడు కేంద్రంగా పునాస మామిడి కేరళ ,మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. ఏటేటా దసరా పండగ సమయంలో నెలరోజులపాటు పశ్చిమ బెంగాల్లో పునాస మామిడికి గిరాకీ ఉంటుంది. పచ్చళ్లకు వినియోగించే పునాస మామిడి జూలై– జనవరి మధ్య పంట వస్తుంది. కందుకూరు సబ్ డివిజన్లో సుమారు 2, 500 ఎకరాలలో పునాస మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఈ సీజన్లో తీవ్ర ఆటు పోటులకు గురైన పునాస మామిళ్ల ధరలు ఇప్పుడు పంట దిగుబడి తక్కువగా ఉండడంతో ధరలు ఊపం దుకు న్నాయి. పంట తక్కువగా ఉన్న ఆగస్టు నెల రెండో వారంలోనూ ఈ మామిడి ధర టన్ను రూ. 70 వేలు పలికింది. ఆగస్టు చివర నాటికి పంట దిగుబడి ఎక్కు వగా రావడంతో ధరలు పడిపోయాయి. ఒక దశలో సెప్టెంబర్‌లో టన్ను పునాస మామిడి ధర 26 వేల మాత్రమే పలికింది. సెప్టెంబర్ చివరి వారం నుంచి కొద్ది కొద్దిగా పెరుగుతూ వస్తున్న పునాస మామిడి ధరలు ఇప్పుడు రెక్కలు తొడుగుతున్నాయి. అయితే మరిన్ని కాయలను ఇచ్చే రైతులకు రూ. 80 వేలు టన్నుకు ధర ఇస్తున్నా.. దళారులు కొద్ది మొత్తంలో సరుకు తెచ్చే రైతులకు కిలోకి రూ. 60 నుంచి రూ. 70 రూపాయలు ధర మాత్రమే ఇస్తున్నారు. ఉలవపాడు కేంద్రంగా పనిచేస్తున్న దళారులే పునాస మామిళ్ల ధరలను శాసిస్తున్నారు. ఈ దళారులు ఇతర రాష్ట్రాల తో పాటు ఆంధ్ర, తెలం గాణలోని వివిధ పట్టణాలకు సైతం ఈ పునాస కాయలు ఎగుమతి చేస్తారు.



ఎగుమతి కోసం ప్లాస్టిక్ ట్రేలో నింపిన పునాస మామిడి కాయలు



పునాస కాయలతో ఉన్న మామిడి చెట్లు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు అని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 36వ డివిజన్ ప్రాంతంలో రూ. 80 లక్షల నిధులు ఖర్చుతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 36వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దడమే తన కర్తవ్యమన్నారు. ప్రస్తుతం బట్వాడి పాళెం ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్నాన,ఇ వీటితోపాటు మరికొన్ని అభివృద్ధి పనులకు త్వరలో ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని పనులను ప్రారంభి స్తామన్నారు. ఈ ప్రాంత అభివద్ధికి మరో 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. రూరల్ నియోజకవర్గం అభివద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 36వ డివిజన్ అధ్యక్షులు పిండి సురేష్, స్థానిక డివిజన్ నాయకులు పిండి సిద్ధార్థ, బి శ్రీనివాసులు, దాసరి రాజేష్, సిద్దయ్య, ఎన్ కష్ణ, జి కష్ణ, జ్యోతి, సునీత, మస్తానమ్మ, నిరోషా, సుప్రియ, అరుణ, ఉసియా, శ్రీదేవి, తేజ, లిఖిత్, నాని, నాగేంద్ర, సూర్య, సాయి తోపాటు పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు పాల్గొన్నారు.

సిఎం బినామీ కంపెనీలలో

భారీ అక్రమాలు

టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

షిర్డీ సాయి, అరబిందో, ఇండోసోల్ కంపెనీలన్నీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మినామి కంపెనీలేనని, ఆ కంపెనీలలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. లక్ష షేర్ క్యాపిటల్ పెట్టుబడి పెట్టిన కంపెనీకి ఓ సంవత్సరం, ఏడు నెలల్లో రూ. 76 వేల కోట్ల ప్రాజెక్టులు కట్టబెట్టారన్నారు. వేలకోట్ల ప్రాజెక్టులు సొంతం చేసుకున్న ఇండో సోల్ కంపెనీ ఇడుపులపాయలో పుట్టిందన్నారు. పెట్టుబడులు పెట్టిన ఐదు నెలల్లో ఇండోసోల్ నుంచి నలబై తొమ్మిది శాతం షేర్లు అరబిందో గ్రూపు కొనేసిందన్నారు. మిగిలిన వాటిల్లో షేర్లు కొనుగోలు కోసం మరో జపనీస్ కంపెనీ వచ్చిందని ఇది భారీ కుంభకోణం అన్నారు. అదాని డిస్టలిరీస్ కూడా బినామేనని, జగన్ బినామీ కంపెనీలు ఢిల్లీ లిక్కర్ కేసులో భాగస్తులు అయినప్పుడు జగన్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగస్వామి కాదా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే షిర్డీ సాయి, అరబిందో, ఇండోసోల్ బూటకపు కంపెనీలపై విచారణ జరుపుతామన్నారు.



మాట్లాడుతున్న ఆనం వెంకట రమణారెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి : ఆప్

ప్రజాశక్తి -వెంకటాచలం : ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ తిరుపతి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు నీరు కట్టు నరేష్ పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ అప్పం జైపాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులుగా మోమిడి ఏడుకొండలునీ నియమించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన రాష్ట్ర పొలిటికల్ అఫైర్ కమిటీ సభ్యులు డాక్టర్ ముద్దినేని వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అవినీతి రహిత పాలన లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీని అరవింద్ కెజ్రీవాల్ స్థాపించారన్నారు. కార్యకర్తలు యం.వంశీ, టి.శ్రీను, శ్రీచందు, శకి, అభినాష్, ఈశ్వరప్ప, కుమార్, రమణయ్య, చిన్నమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఎన్నికలొస్తున్నాయ్.. కష్టపడండి..!

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందను, ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాల న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. వైసిపి అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ, టిడిపికి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్న వాస్తవాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రస్తుతం పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ రాబోయే టిడిపి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం ఉంటుందని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని పరకంటపాడు దగ్గర మన్నేరులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఇసుక లోడు ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్‌పై దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జెవివి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు జన విజ్ఞాన వేదిక మండల శాఖ నూతన కార్యవర్గగౌరవాధ్యక్షులుగా జి.రామారావు ఆధ్యక్షులుగా జె.నర్సింగరావు ఎన్నిక య్యారు. సహాధ్యక్షులుగా ఎం కోటేశ్వరరావు,వి.శరత్ బాబు, కోశాధికారిగా ఎస్‌కె మహబూబ్ బాషా, మహిళా కార్యదర్శి వీరనారాయణమ్మ, మండల కార్యద ర్శులుగా చిత్తారు వెంకటేశ్వర్లు, శ్రీధర్ ,మాదవ, ఎ పార్వతి సమత విభాగం కళ్యాణి, విజయ కుమారి, సలహ సబ్యులుగా యం.కొండయ్య, బి.కష్ణయ్య జి.వి.మాల్యాద్రి ఎన్నికయ్యారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు మండలం, కొత్తపల్లి పాలెంకు చెందిన మాక సురేష్, భవానిల కుమార్తె శ్రావ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. శ్రావ్య ఆరోగ్య పరిస్థితి గమనించిన కరేడు గ్రామానికి చెందిన అమృత విద్యా సంస్థల అధినేత కె.జాలి రెడ్డి స్పందించారు. ఆపరేషన్ నిమిత్తం రూ. 30 వేల నగదును ఆ కుటుంబానికి అందించారు. శ్రీ సాయి ఓరియంటల్ పాఠశాల కరస్పాండెంట్ కె.శేషమ్మ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కరేడు గ్రామస్తులు రైతుల పాల్గొన్నారు.



పిల్లలతో స్నేహంగా ఉండాలి

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ : నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్‌లోని ఎస్‌విఆర్ స్కూల్లో ఆదివానం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. తల్లిదండ్రులు తమ కష్టసుఖాలు పిల్లలు తెలుసుకునేలా, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిం చాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఆకుల మహేందర్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ సీఐ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ సోషల్ మీడియాను అవసరానికి అనుగుణంగా ఉపయో గించుకోవాలన్నారు. ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. మనం పొందిన జ్ఞానం సమాజానికి ఉపయో గపడేలా ఉండాలన్నారు. కరస్పాండెంట్ అందె శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు కరిక్యులమ్ ఆక్టివిటీస్‌కు ప్రాధాన్యతనిస్తామన్నారు.



ఆలయం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కామాక్షితాయి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా శివాడ పరంధామరెడ్డి, ముత్తుస్వామి, అధ్యక్షులుగా మొలబంటి శేఖర్, ఉపాధ్యక్షులుగా కోటపాటి. కష్ణమ నాయుడు, అల్లూరు రమణయ్య, దాసినేని ప్రసాద్ సెక్రటరీగా చోప్పా వెంకటేశ్వర్లు ,జాయింట్ సెక్రటరీలుగా ఇండ్ల రవీంద్ర, సిరిగిరి ఓబులేసు, కోశాధికారిగా అడపాల మస్తాన్ రెడ్డి , కార్యవర్గ సభ్యులుగా ఐతా రవివర్మ, విరు మాండి కష్ణను ఎన్నుకున్నారు. ఎంపికైన నూతన కార్యవర్గం చే గ్రామపెద్దలు మారు వెంకట రామిరెడ్డి, చిర్రా.రమణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

నాచు పెంపకంపై అవగాహన

నెల్లూరు : మత్స్యకార మహిళల ఉపాధి నిమిత్తం సముద్ర నాచు పెంపకంపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు ఎం నాగేశ్వరరావు తెలిపారు. వి ఆర్ సి గ్రౌండ్ లో మత్స్యశాఖ, జాతీయ మత్స అభివద్ధి సంస్థ చివరి రోజు కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార మహిళ ఉపాధి కోసం నిర్వహిస్తున్న శిక్షణలోసముద్ర నాచురకాలు, వాటిని పెంచే అరాపై పద్ధతి తదితర పద్ధతుల గురించి వివరించారు. బాపట్ల జేడి సురేష్, నెల్లూరు మత్స్యశాఖ ఏడి రంగనాథ బాబు, ఎన్ ఎఫ్ డి బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయకుమార్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - లింగసముద్రం : భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఆదివారం లింగసముద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం మండల అధ్యక్షులు షేక్ హజరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం పోరాట ఫలితంగా 1996వ సంవత్సరంలో కార్మిక సంక్షేమ చట్టం వచ్చిందని,కానీ ఆచరణలో కార్మికులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, సంక్షేమ బెర్డు దగ్గర ఉన్న కార్మికుల డబ్బులు 1200 కోట్లు వేరే పథకాలకు దారి మళ్లించిందని, దీనివల్ల కార్మికులకు రావలసిన బకాయిలు పేరుకుపోయి ఉన్నాయని వీటిని వెంటనే కార్మకులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తవారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,కార్మికుల అడ్డాలను ఏర్పాట్లు చేయాలని, సమావేశాలు జరుపుకోవాడానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని రెన్యువల్ చేసు కోవాడానికి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు షేక్. హజరత్, ఎ.సురేష్, పూరిమిట్ల శ్రీను,చింతా సుధాకర్,దగ్గు రవి, కామేపల్లి మహేష్,దాసరి అక్కయ్య,బొడ్డు శ్రీనివాసులు, ఎ.కొండయ్య, చీమల మల్లి ఖార్జున, మాచర్ల శివ,పూరిమిట్ల చిన రాఘవులు,పత్రా విలియం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : నారాయణ

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగరంలోని గోమతి క్యాంప్ కార్యాలయంలో 9,11,16,44,45,46,48 డివిజన్ల పార్టీ నాయకులతో మాజీ మంత్రి, నగర టిడిపి ఇంచార్జి పొంగూరు నారాయణ ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2024 లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.. ప్రతి కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుందన్నారు.. త్వరలోనే అధినేత బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాక్షస పాలన అందిస్తున్న జగన్ కి బుద్ధి చేప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

రివిట్‌మెంట్ పనులు పూర్తి చేయాలి : జనసేన

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగరంలోని 53, 54 డివిజన్ల పరిధిలో ఉన్న భగత్ సింగ్ కాలనీలో జరుగుతున్న పెన్నా నది రివిట్మెంట్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వెంటనే పూర్తి చేసి ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన జన సైనికులతో కలిసి రివిట్మెంట్ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులు ఎదు ర్కొం టున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది నవంబర్ నెలలో ఇదే ప్రాంతాన్ని తాము సందర్శించినట్లు తెలిపారు. రివిట్మెంట్ పనులు జరుగుతున్న సందర్భంగా నదిలో పిల్లలు పడిపోయే ప్రమాదముందన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి ఖంతర్, డివిజన్ ఇంచార్జిలు సుల్తాన్ బాషా, రాము, ఇంతియాజ్, వినయ్. జనసైనికులు తహసీన్, గణేష్, అఫ్రోజ్ పాల్గొన్నారు.



'మానుగుంట'పై ఆరోపణలు సరికాదు: వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డిపై టిడిపి నాయకులు ఇంటూరి నాగేశ్వరరావు నిరాధార ఆరోపణలు చేయడం సబబు కాదని వైసిపి నాయకులు తెలిపారు. ఇదేవిధంగా కొనసాగితే ఉపేక్షించబోమని వారు హెచ్చరించారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి 1989కి ముందు ఆస్తులు.. ఇప్పటి ఆస్తులలో తేడా ఎమిటో నాగేశ్వరరావు ఆదారాలు ఉంటే చూపాలని వైసిపి కార్యదర్శ చీమల వెంకట రాజా డిమాండ్ చేశారు. ఇసుక,మట్టి,మద్యం మాఫీయా గురించి మాట్లాడే అర్హత నాగేశ్వరరావుకి లేదన్నారు. గ్రామాల్లో మట్టి,ఇసుక ఎవరు తోలుకుంటున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు.తప్పడు ఆరోపణలతో ఎంఎల్ఎపై బురద చల్లాలని చూస్తే సహించేది లేదన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చుపెటే పద్ధతి టిడిపికే ఉందన్నారు. కందు కూరులో టిడిపి హయాంలో ఎన్ని దాడులు,హత్యలు జరిగాయే అందరికి తెలుసన్నారు. దాడులకి బయపడి వర్తకులు అనేక మంది కందుకూరు వదిలి వెళారని రఫీ చెప్పారు. టిడిపి నాయకులు బరితెగించి అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. జెసిఎస్ కన్వీనర్ కిషోర్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేది ఎవరో ప్రజలకు తెలుసునని, లేనిపోని అపోహలు కల్పించడం వల్ల ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధి పొందాలని చూస్తున్నారని ఇది ఎన్నటికీ జరగదని ఆయన హితవు పలికారు. సంస్కారం లేకుండా సిఎం, ఎంఎల్ఎను ఎకవచనంతో సంభో దిస్తు ఇంటూరి మాట్లాడం తగదన్నారు. విలేకర్ల సమావేశంలో వైసిపి నాయ కులు ఇంటూరి హరిబాబు, నలమోతు చంద్ర మౌళి, పరిటాల వీరాస్వామి,గంగవరపు వెంకటరావు,పి తిరుపతి రెడ్డి,ఎన్ పోతురాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నిరసనలు

'న్యాయానికి సంకెళ్లు' వేశారంటూ నినాదాలు



కందుకూరులో..



నెల్లూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో కందుకూరులో ఆదివారం రాత్రి న్యాయానికి – సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కోవూరు రోడ్డులోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం దగ్గర పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు చేతికి చేతులకు నల్ల రిబ్బన్లు సంకెళ్లు కట్టుకొని నిరసన తెలిపారు. 15 నిమిషాల పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా ప్రకాశం పంతులు విగ్రహానికి నాగేశ్వర రావు పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమం చేపట్టారు.

నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గ ప్రజలతో కలిసి 'న్యాయానికి సంకెళ్లు' అనే కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం టిడిపి నాయకులు, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన రెండు చేతులను ఇనుప గొలుసు కట్టుకొని వినూత్న రీతిలో వైసిపి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. స్థానిక ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ చేతులను తాళ్లతో బంధించుకొని వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాపూరు : వెంకటగిరి నియోజవర్గం రాపూర్ పట్టణంలో న్యాయానికి సంకెళ్ల కార్యక్రమం చేపట్టారు. పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాపూరు పట్టణ ఉపాధ్యక్షులు గజరా వేణుగోపాల్ ,షేక్ అహ్మద్ అల్లం రాఘవయ్య సికిందర్ లతీఫ్ ఆరిఫ్ అన్వర్ చింతగుంట రాజా బత్తల సాయిర్ షాకీర్ షాజహాన్ జాఫర్ గౌస్ బాషా బాలకృష్ణ ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని సురక్షి తంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మండలంలోని చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర రాజస్థాన్ రాష్ట్రం పుష్కర్ బ్రహ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. జగన్ నియంత పాలన సాగిస్తూ, ప్రజలను, ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్నారన్నారు.

నెల్లూరు అర్బన్ : జగన పాలనలో న్యాయానికి సంకెళ్లు పడ్డాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం చేపట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వారంతా చేతులకు సంకెళ్లు వేసుకుని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.

పొదలకూరు : కారాగారంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణిస్తుందని, ఆయన హెల్త్ బులిటెన్ శ్రేణులను కలవరపెడుతుందని టిడిపి పొదలకూరు మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె చంద్రబాబు ఆరోగ్యం కుదుట పడాలని, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.నారా చంద్రబాబునాయుడు పట్ల ముఖ్య మంత్రి జగన్ క్రూరంగా వ్యవహరిస్తున్నారని టిడిపి మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు విమర్శించారు. దివారం ఆయన స్థానిక శివాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో పొదలకూరు టిడిపి నాయకులు బి. మల్లికార్జున నాయుడు , కె వెంకటేశ్వర్లు నాయుడు, భాస్కర్ రెడ్డి, ఎస్కే జమీర్ భాష, టిడిపి కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.


శరన్నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ : శ్రీదేవి శరన్నవరాత్రు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి నగరంలోని స్టోన్‌హౌస్‌పేట శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పలు పూజా కార్యక్ర మాలు జరిగాయి. భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తగిన సౌక ర్యాలు కల్పించారు. ఈ ఉత్సవాలు ఈనెల 25వ తేదీ వరకూ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి : మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు అంకమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు ప్రతిష్టించి 41వ రోజు అయిన సందర్భంగా ఆలయంలో జరిగే కార్యక్రమాలు వైభవంగా జరిపించాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, ఆలయ ఇఒ కష్ణవేణికి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు సూచించారు. అమ్మవారి విగ్రహా ప్రతిష్ట జరిగిన తర్వాత మొదటిగా వచ్చే నవ రాత్రులు ఎంతో వైభవంగా ప్రతిష్టా త్మకంగా జరిపించాలని ఆయన సూచించారు. 41వ రోజు భక్తులు అమ్మవారిని దర్శించు కునేందుకు పెద్ద ఎత్తున వస్తారు కనుక వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చూడాలని ఆలయ ఇఒకు సూచించారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆత్మకూరులోని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు దగుమాటి శివారెడ్డి, చెరుకూరు కామాక్షయ్యానాయుడు, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్ బాషా, కొప్పోలు చిన్నపరెడ్డి, కొండా చిన్న వెంకటేశ్వర్లు, మునీర్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : యువతకు, విద్యార్థులకు అబ్దుల్‌కలాం ఎల్లప్పుడూ ఆదర్శప్రాయుడని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం భారతరత్న, 11వ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడుతూ అబ్దుల్‌కలాం భారతదేశానికి ఎనలేని సేవలందించారన్నారు. రాష్ట్రపతిగా పదవి విరమణ అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వం వికాస శిక్షణ ఇస్తూ నిరాడంబర జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : భారత దేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త, రాష్ట్రపతి, నేటి యువతరానికి స్ఫూర్తిదాత డాక్టర్ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 92వ సందర్భంగాఆదివారం కావలి విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలను సమర్పించి ఘనంగా నివాళులుఅర్పించారు. విశ్వశాంతి రమణయ్య, ప్రసాద రావు, ఘంటసాల రామచంద్రయ్య, మాలకొండారెడ్డి, దిలీప్ కుమార్, టిసి మాల్యాద్రి, మొఘల్ సలీంబేగ్, మహమ్మద్, రఫీ, సురేంద్ర, మధుసూదన్ రావు, నందిపాటి రమేష్, బ్రహ్మయ్య, కిరణ్ కుమార్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన డాక్టర్ అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను చుంచులూరులో షేక్ ఖాజావలి అలియాస్ టోపీ సాయిబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్రకుమార్ మాట్లాడుతూ అబ్దుల్‌కలాం జీవితం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని, రక్షణ రంగంలో భారతదేశాన్ని ఎదురులేని శక్తిగా నిలపడంలో వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. రాష్ట్రపతిగా భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంచడానికి ఎంతగానో కషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలాం విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితిలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న దూబిశెట్టి శివశంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, కలిశెట్టి చరణ్ తేజ, ఖాదర్ బాషా, వనం నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్‌లోని తమ కార్యాలయంలో 60మంది నిరుపేద వృద్ధులకు రూ.70వేలు విలువ చేసే బియ్యం, నెలసరి నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది ఎం.బాబూరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ దొడ్ల రామచంద్రా రెడ్డి (డి.ఆర్.) కావలిలో లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. ఆయన పేరుపై పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలియజేశారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం కలుగజేస్తున్నారన్నారు. తాను విశ్వోదయ, జవహర్ భారతి పూర్వ విద్యార్థి అయినందుకు గర్వపడుతున్నానన్నారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, విష్ణు, సతీష్ సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు త్వరగా విడుదలవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై వారి ఆరోగ్య క్షేమం కోసం మండల టిడిపి శ్రేణులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం పట్టణంలోని ఏబీఎన్ చర్చిలో మాజీ ఎంఎల్ఎ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ త్వరగా విడుదల కావాలని ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, బొజ్జా నరసింహులు, అలిజాన్, ఇ లీయాజ్, కుర్రా వెంకటేశ్వర్లు, సురేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు సందాని, ఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం



ప్రజాశక్తి-సీతారామపురం : రీ సర్వేలో ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎం.వి.సుధాకర్‌రావు తెలిపారు. ఆదివారం మండలంలోని నారాయణమ్మపేట రెవెన్యూ పరిధిలో భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. సర్వేయర్ శ్రీకాంత్, వీఆర్ఓ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విచారణ



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని కాంచెరువులో శనివారం జరిగిన అట్రాసిటీ కేసుకు సంబంధించి కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ ఆదివారం విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన గుంటుపల్లి నాగభూషణం పొలంలో కాపలాదారుడుగా ఉన్న జయపాల్ పోయిల్లపై అదే గ్రామానికి చెందిన బోడపాటి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి కులం పేరుతో దూషించి, కొట్టినట్లు ఫిర్యాదు రావడంతో ఆ ఫిర్యాదు నిమిత్తం విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్ఐ విజయ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం



ప్రజాశక్తి-నెల్లూరు : శ్రీ గణేష్ సేవామిత్ర మండలి సంస్థాపకుడు చిట్టేటి సందీప్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆదివారం నగరంలోని విశాలాక్షి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిఎస్ఎం సభ్యులు సందీప్ రెడ్డి మిత్రబృందం అందరు కూడా కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వృద్ధులందరికీ పంచిపెట్టి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, గాలి శ్రీధర్ ప్రసాద్, రాజేష్, పవన్, రాజేష్, పరంధామయ్య, ప్రవీణ్, హరి కృష్ణ, సందీప్, మిత్రబృందం పాల్గొన్నారు.

సంగంకు చేరిన సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-సంగం : మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం నుండి తిరుమలకు చేపట్టిన టిడిపి నాయకుల సైకిల్‌యాత్ర ఆదివారం సంగంకు చేరుకుంది. చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని వారు ఆకాంక్షించారు. అన్ని జిల్లాలు తిరిగి చివరిగా సైకిల్ యాత్రను కుప్పంలో ముగించుకొని తిరుమలను దర్శిస్తామని తెలిపారు.

దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా రాజరాజేశ్వరి దేవి, బాల త్రిపురసుందరి దేవి అమ్మవార్లను పూలతో అలంకరించి వేద పండితులు పూజలు నిర్వహించారు. తొలి రోజు రాజరాజేశ్వరి దేవి, బాల త్రిపురసుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తొమ్మిది రోజులు పూజలు జరుగుతాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అమ్మవారి ఆలయాల్లో ఆదివారం నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని తూర్పు రొంపిదొడ్లలో వెలసి ఉన్న శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయంలో తొలిరోజు ఉదయం నుంచి అభిషేకాలు, కుంకుమ అర్చన, హోమాలు వంటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు ప్రత్యేక దర్శనం ఇచ్చింది.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పట్టణంలోని పలు ఆలయాలలో ఆదివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలిరోజు 108 మంది ముత్తైదువలు కలశాలను ఆత్మకూరు పాత బస్టాండ్ నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొని కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు.

ప్రజాశక్తి-సంగంలో సంగమేశ్వర స్వామి, గంగమ్మ తల్లి ఆలయాల్లో కలశ స్థాపనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. అర్చకులు తొలిరోజు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాల మధ్య పెన్నానదిలో కలశానికి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో కలశ స్థాపన చేశారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పక్కాగా విజిబుల్ పోలీసు సేవలు

- ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి



ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లావ్యాప్తంగా ప్రశాంతతకు ఎటువంటి భంగం కలగకుండా, ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలకు చోటివ్వకుండా కట్టడి చేసేందుకే జిల్లాలో పక్కా విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నామని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థ, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, పేకాట, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ అదుపునకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఆయన మాటల్లోనే...

ప్రశ్న. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ట్రాఫిక్ నియమనిబంధనలు ఉల్లంఘించడంవల్ల వాహనాలు నడపడం వంటి ఘటనల వల్ల రోడ్డు ప్రమాదాలు నిత్యం నగరంలో అధికంగా చోటు చేసుకుంటున్నాయి. వాటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. విజిబుల్ పోలీసింగ్, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, పేకాట, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ మొదలైన వాటిని పూర్తిగా అరికట్టేందుకు నగరంలోని ప్రధాన రహదారుల కూడళ్లలో ప్రతి నిత్యం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రజలను అసౌకర్యానికి గురి చేసే బహిరంగ మద్యపానంపై చర్యలు తీసుకుంటున్నాం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవన కార్యక్రమాలు జరుగుతున్నట్లు పక్కాగా సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహిస్తున్నాం. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి వల్ల స్థానికంగా ఉండే ప్రజలకు ఇబ్బంది కలగడమే కాక, మహిళలపై నేరాలు జరిగేందుకు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎక్కడైనా జనవాసాల మధ్య, బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనం జరుగుతున్నట్లు గుర్తిస్తే సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం అందజేయాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. అంతే కాకుండా రోడ్లు, నడకదారులు, శివారు ప్రాంతాలలో విస్తృతంగా, నిర్మానుష్య ప్రాంతాలు, వంతెనలు, కల్వర్టులు, అటవీ ప్రాంతాలు, పార్కులు, రహదారులు ప్రక్కన, పాడుబడిన భవనాలలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నాం. బహిరంగంగా మద్యం సేవిస్తూ, బెదిరింపులు, ఆకతాయి చర్యలకు పాల్పడే వారందరినీ గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి, కేసులు నమోదు చేయడం, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న. ట్రాఫిక్ నియమనిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఈ-ఛలానా ద్వారా ఎంత మొత్తం వసూలు చేశారు. ఎన్ని కేసులు నమోదు అయ్యాయి..?

జవాబు. కారు నడిపే సమయంలో వాహనదారులు సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు కలిసి ప్రయాణం చేయడం (ట్రిపుల్ రైడింగ్), లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాన్ని నడపడం (మైనర్ డ్రైవింగ్), లారీలు, ట్రాక్టర్లు ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు ఈ-చలానా ద్వారా జరిమానాలు విధిస్తున్నాం. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు నిబంధనలు అతిక్రమించిన వారిపై జిల్లా వ్యాప్తంగా ఈ-చలానా ద్వారా 73237కేసులు నమోదు చేసి, మొత్తం రూ.2,28,21,170 జరిమానా విధించాం. విస్తృతంగా వాహనాల తనిఖీ చేసి 7099 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, వివిధ కోర్టులలో రూ.85,42,000 ఫైన్ విధించారు. ఈ ఏడాది 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 14 మందికి 3 నుండి 7రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్‌పై విస్తృతంగా దాడులు నిర్వహించి 11689 కేసులు నమోదు చేసి రూ.9,04,200 ఫైన్ విధించాం.

ప్రశ్న. పేకాటకు సంబంధించి ఎన్ని కేసులు నమోదు అయ్యాయి. ఎంత మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఎంత మేరకు నగదు సీజ్ చేశారు..?

జవాబు. జిల్లాలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు పేకాట స్థావరాలపై రైడ్లు నిర్వహించి 165 కేసులు నమోదు చేశాం. ఈ కేసులకు సంబంధించి 825మంది నిందితులను కోర్టుకు హాజరు పరిచాం. అదే సమయంలో పేకాటరాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.14,23,898 నగదు కోర్టుకు అప్పగించాం. అదేవిధంగా జిల్లాలో కోడి పందేల స్థావరాలపై రైడ్ లు నిర్వహించి 27 కేసులు, 125మంది నిందితులు, రూ.1,58,360 నగదు సీజ్ చేశాం. సింగిల్ నంబర్ స్థావరాలపై దాడులు నిర్వహించి 40 కేసులు, 123 మంది ముద్దాయిలు, రూ.1,44,700 నగదు స్వాధీనం చేసుకున్నాం. చట్టవిరుద్ధ అసాంఘిక కార్యకలాపాల గురించి బహిరంగ మద్యపానం గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ డయల్ 100 ద్వారా గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.



పూజలు చేస్తున్న వైసిపి నాయకులు

హ్యాట్రిక్ విజయం కోసం పూజలు

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి ఎంఎల్ఎ అభ్యర్థిగా మూడోసారి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నీ ప్రకటించడంతో ఆదివారం కావలి రూరల్ వైసిపి నాయకులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నగారిపాలెం పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ ముందర పొట్టమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు మాట్లాడుతూ ఇటీవల నెల్లూరులో విపిఆర్ కన్వర్షన్‌లో జరిగిన కావలి నియోజక వర్గ సమీక్షా సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షతన కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముచ్చటగా మూడోసారి మన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగానే అమ్మవారికి కుంకుమ పూజ, పాలాభిషేకం, నూటొక్కా టెంకాయలు కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని ప్రతి నాయకుడు కార్యకర్త సమిష్టిగా పనిచేసే మూడోసారి మన ఎంఎల్ఎను 35వేల మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నర్రవాడలో 'కాకర్ల' వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండల పరిధిలో నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎన్‌టిఆర్ సంజీవని రథంతో ఉచిత వైద్యసేవలను అందించారు. ఆదివారం దుత్తలూరు మండల పరిధిలోని నర్రవాడ బిసి కాలనీ రామాలయం వద్ద 145వ రోజు అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితముగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 118 మంది గ్రామస్తులను వివిధ ఆరోగ్య సమస్యలను డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్య శిబిరాన్ని సందర్శించి సంజీవని ఆరోగ్య రథం అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తుల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలపై చర్చించారు. ఉచిత వృత్తి విద్య శిక్షణలో భాగంగా మహిళల అభివృద్ధికి తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసి మహిళలకు బ్యూటిషన్ టైలరింగ్ మూడవ బ్యాచ్ శిక్షణ యువతకు ఉచిత కార్ డ్రైవింగ్ అందిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా పెళ్లి కానుకలు ఆరోగ్య సమస్యలకు ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. అనంతరం గ్రామస్తులతో చంద్రబాబు అక్రమ అరెస్టుపై నల్ల జెండాలతో నిరసన తెలిపారు.



ఉపాధ్యాయుడికి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.ప్రసాద్ జాతీయ విశిష్ట సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. ఉషోదయ ఫౌండేషన్ (భాకరాపేట, తిరుపతి జిల్లా) వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నవారికి డాక్టర్ బోయి భీమన్న స్మారక జాతీయ పురస్కారాన్ని తిరుపతి జిల్లాలోని బాకరాపేట, అర్జున్ మహల్‌లో ఆదివారం పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా తెలుగు సాహిత్యం, కళా రంగాలలో డాక్టర్ ఎం.ప్రసాద్ చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా డాక్టర్ ఎం.ప్రసాద్‌కు ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ధనాశి ఉషారాణి సాహితీ పురస్కారాన్ని అందజేశారు. ప్రతిభా పురస్కార గ్రహీత డాక్టర్ ఎం.ప్రసాద్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

సమస్యల పరిష్కారానికి పోరు

ప్రజాశక్తి-కావలి రూరల్

గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా తలపెట్ట దలచిన ఆందోళనకు సిద్ధం కావాలని గ్రామ, వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రహీం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి డి.అంకయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని క్లాత్ మార్కెట్ అసోసియేషన్ భవన్‌లో ఆ సంఘం కావలి డివిజన్ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అవినీతి రహితంగా, నేరుగా, త్వరితగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల్లో 19శాఖల ఉద్యోగులను నియమించిందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో దాదాపు లక్షా 40 వేల ఉద్యోగాలు కల్పించి అందులో తమకు ఉద్యోగ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉందని తెలిపారు. అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బతుకులను గాలిలో దీపాలుగా మార్చివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న నాయకులు

అందరిలాగే సచివాలయ వ్యవస్థలో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్ కూడా నియమింపబడ్డదని అందరికీ వర్తించే పనివేళలు, సెలవులు వర్తిస్తాయని అవేవి వర్తింపజేయకుండా విద్యుత్ సంస్థలు బ్రిటీష్ చట్టాలను అమలు చేస్తూ బానిసల కన్నా హీనంగా పని చేయిస్తున్నారని వాపోయారు. విద్యుత్ సంస్థలు సచివాలయ ఉద్యోగుల కన్నా ఏ ఒక్క రూపాయి కూడా అదనంగా ఎనర్జీ సెక్రటరీలకు చెల్లించడం లేదని వారన్నారు. వారి విధానాల ప్రకారం వారి ఉద్యోగులకు ఇచ్చే ఇతర అలవెన్సులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అవి ఇవ్వకుండా వారి ఉద్యోగులు సకాలంలో ప్రజలకు సర్వీసును అందించకపోతే వేసే ఫైన్ తమకు వేస్తూ జీతాలలో కోతలు మాత్రం విధిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ తమను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమానికి గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి సభ్యులు అనిల్,కావలి డివిజన్ నాయకులు ఎస్.వెంకట్రావు, బి.కళ్యాణ్, పి.వెంకటేశ్వర్లు, శివకుమార్, అంకయ్య, రామలింగయ్య, తదితరులు నాయకత్వం వహించారు.

పలుచోట్ల టిడిపి నేతల నిరసనలు

ప్రజాశక్తి-కావలి

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు ఆదివారం తన చేతులకు సంకల వేసుకొని నిరసన చేపట్టారు. లేచి నిలబడే అవకాశం లేక పోయినా మంచంపై పడుకుని, సంకెళ్లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలన్నారు. ఆయన ఆరోగ్యం బాగాలేనందున వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చాలని కోరుకుంటున్నానన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. పోలవరం, అమరావతి ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే చంద్రబాబు నాయుడు రావాలన్నారు. రాష్ట్రంలో కర్మాగారాలు రావాలంటే చంద్రబాబు నాయుడు రావాలన్నారు. విద్యాసంస్థలు తెరవాలంటే, చంద్రబాబు నాయుడు రావాలన్నారు. సైకో జగన్ ఎన్నో స్కూళ్లను మూసివేశాడని, ఎన్నో మందికి ఉపాధి లేకుండా చేసేసాడన్నారు. గ్రావెల్, ఇసుక, మట్టి, జగన్ లేఅవుట్లో, లిక్కర్, రాష్ట్రం నుంచి ఆడపిల్లలను ఆడపిల్లలను తరలించే మాఫియాలను, వికలాంగులు, ఎస్‌సి ఎస్‌టి మైనారిటీలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఇవన్నీ జరుగుతున్నాయని, కనుక ఈ రాష్ట్రానికి చంద్రబాబే అవసరమన్నారు.

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు అరెస్టును, నిర్బంధాన్ని నిరశిస్తూ నేడు "న్యాయానికి సంకెళ్లు" కార్యక్రమానికి టిడిపి ఇచ్చిన పిలుపులో భాగంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆయన అనుచరులతో ఆదివారం "న్యాయానికి సంకెళ్లు" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అనుభవంతోపాటు, మచ్చలేని యోధుడిగా చంద్రబాబు కొనసాగారన్నారు. చంద్రబాబు విజనరీ కలిగిన నాయకుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచపటంలో ఆనాడు నిలిపిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. రాజకీయ కక్షలతోనే చంద్రబాబును అరెస్టు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించడమే కాకుండా ఇంకెన్నాళ్లు న్యాయానికి సంకెళ్లు వేస్తారన్నారు. కార్యక్రమంలో ఏగూరి చంద్రశేఖర్, ఖాదర్ భాషా, మేడికొండ సుకుమార్, కావేటి శివకుమార్, ప్రళయకావేరి మల్లిఖార్జున, తోట కళ్యాణ్, సుందర్, మలిశెట్టి యువత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం "న్యాయానికి సంకెళ్లు" అనే కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయించి, న్యాయానికి సంకెళ్లు వేసిన జగన్ నియంతృత్వ పోకడలు దేశమంతా తెలిసేలా వారివారి చేతులకు నల్ల తాడుతో కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా "న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లు", "చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించండి", "సిఎం డౌన్‌డౌన్" అంటూ నినాదాలు చేశారు. ప్రజలందరూ చంద్రబాబు ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-అల్లూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ తదితర ఆరోపణలతో వైసిపి ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి నేతలు, కార్యకర్తలు 'న్యాయానికి సంకెళ్లు' పేరుతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద చేతులకు తాళ్లు, నల్ల రిబ్బన్లు, సంకెళ్లు కట్టుకొని టిడిపి నేతలు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బుల్లా కృష్ణ రెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణ చైతన్య, అరగల రమణయ్య, షేక్ నజీర్ బాషా, చెంతటి రాజశేఖర్, రాజేంద్ర, కావలి జగన్, కావలి కృష్ణ, పాశం దయాకర్, హరీష్, కావలి వెంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆ పార్టీ నేతలు కార్యకర్తలు వినూత్న నిరసన చేపట్టారు. ఆత్మకూరులో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం పోరెత్తించారు. చేతులకు తాళ్లు రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని రాత్రి ఏడు గంటలకు మున్సిపల్ బస్టాండ్ వద్ద నుండి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. బిఎస్ఆర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి, చంద్రా వెంకటసుబ్బ నాయుడు, మండల రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కౌన్సిలర్లు గౌస్ బాషా, సూరా భాస్కర్‌రెడ్డి, మాదాల శ్రీనివాస నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మధు, జయకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి రూరల్ : బైక్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కావలి పట్టణంలోని వైకుంటపురం, పెంకుల ఫ్యాక్టరీ సంఘానికి చెందిన గుంజి శ్రీనివాసులు మున్సిపాలిటీలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం అన్నగారి పాలెం గ్రామంలో అతనికి రావాల్సిన బాకీ డబ్బుల కోసం మోటర్ సైకిల్‌పై పోతుండగా, అదే మున్సిపాలిటీలో పనిచేస్తున్న మధుబాబు తాను కూడా వస్తానని చెప్పాడు. ఇద్దరూ మోటార్ సైకిల్‌పై అన్నగారిపాలెం వెళ్తుండగా తుమ్మలపెంట సెంటర్ దగ్గరకొచ్చేసరికి ముందు పోతున్న ఆటోను తప్పించబోయి అదుపు తప్పి మోటార్ సైకిల్ బోల్తా పడింది. ఈ ప్రమాదం లో మధుబాబుకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మరణించాడు. శ్రీనివాసులును ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాయిధర్మతేజ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో సుప్రీమ్ హీరో సాయి ధర్మతేజ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ నాయకులు చింతాల వెంకట్రావు, కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, పట్టణ అధ్యక్షులు పోబ్బ సాయివిఠల్, టౌన్ పవన్‌కళ్యాణ్ అధ్యక్షులు మన్నెపల్లి రిషికేష్, రూరల్ మండలం ఇన్‌ఛార్జి గుడిపల్లి వెంకయ్య, మల్లి, బెల్లంకొండ మస్తాన్, తిరుమలశెట్టి సుధీర్, నవీన్, మంద శ్రీను పాల్గొన్నారు.

జనసేన గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో కాపులకు రాజ్యాధికారం దక్కించుకునే దిశగా అడుగులు వేస్తున్న పవన్‌కళ్యాణ్‌ను, జనసేనను, ఆ పార్టీతో జట్టుకట్టనున్న మిత్రపక్షాల పార్టీల అభ్యర్థులను గెలిపించుకునే దిశగా కాపుసంక్షేమసేన (కె.ఎస్.ఎస్.) కృషి చేయాలని వక్తలు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక ఎ.వి.ఎస్. కళ్యాణ మండపంలో కె.ఎస్.ఎస్. కావలి నియోజకవర్గ "కాపు సంక్షేమ సేన" నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుధామాధవ్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రముఖ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, కావలి జనసేన ఇన్‌ఛార్జి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ ఎం.వి.రవీంద్ర, బలిజ కాపుసంఘం అధ్యక్షులు తోట వెంకటశేషయ్య, కావలి జనసేన సలహాదారు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి ఇన్‌ఛార్జి సురేష్, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎన్నికల్లో టిడిపి, జనసేన పొత్తులో భాగంగా కావలి నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థికి ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో కావలి నియోజకవర్గంలో కాపులకు ఉన్న 52వేల ఓట్లు వేరే అభ్యర్థికి పోకుండా ఓటు చేయించుకోగలిగితే, ఇక్కడ జనసేన పార్టీ అభ్యర్థి గెలిచి తీరుతారని జోస్యం చెప్పారు.



ఒక్కో పార్టీ వెనుక ఇద్దరు, ముగ్గురు బలిజలు చేరి, వారిచేతుల్లోనే బలిజల ఓట్లు ఉన్నట్లు, బలిజ జాతికి ఆయా పార్టీలు ఏ మేలు చేయకపోయినా, తమ ఆధ్వర్యంలోనే బలిజ జాతి ఓట్లన్ని వేయిస్తామని, కొందరు కుల ద్రోహులు స్థానిక ఎంఎల్ఎ దగ్గర ప్రకటించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైనా కె.ఎస్.ఎస్. కావలి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా సాదుశ్రీధర్, పాలడుగు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, గుంటుపల్లి కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా పసుపులేటి బాబురావు కార్యదర్శిగా, రామిశెట్టి కిషోర్ కార్యదర్శిగా, బెల్లంకొండ వెంకటేశ్వర్లు కార్యదర్శిగా, తిరుమల శెట్టి సుధీర్,ని కార్యదర్శిగా మొత్తం ఏడు మందిని కె ఎస్ ఎస్ సభ్యులుగా నియమించారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా కాపు సంక్షేమ సేన జిల్లా జనరల్ సెక్రెటరీ పసుపులేటి ప్రసాద్, కె.ఎస్.ఎస్. యువసేన జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి లక్కాకుల శ్రీరాములు, మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాణి భవాని, ప్రధాన కార్యదర్శి హైమావతి, జిల్లా సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు బండి అనిల్ రాయల్, తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కలిగిరి :



ఉదయగిరి నియోజకవర్గ కాపు సంక్షేమ సేన నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు సుధామాధవ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాపులకు రాజ్యాధికారం లేదని వంగవీటి మోహనరంగా వచ్చినప్పుడు ఆయన్ను కాపులు ఆశించని స్థాయిలో ఆదరించలేదని ఆయన మరణాంతరం ఆయన విలువ తెలిసిందన్నారు. అలాంటి తప్పు మళ్లీ జరగకుండా ఉండడం కోసం మాజీ మంత్రి హరిరామ జోగయ్య స్థాపించిన కాపు సంక్షేమ సేన జనసేనపార్టీకి ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలిపారు. పేదో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవడమే కాపు సంక్షేమ శాఖ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా నిమ్మలపల్లి రామచైతన్య, ఉపాధ్యక్షులుగా కృష్ణంశెట్టి దిలీప్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలో అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ కర్తవ్యాలను తూ.చా. తప్పకుండా పాటిస్తామన్నారు. కార్యక్రమంలో కావలి ప్రముఖ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, కాపు సంక్షేమ సేన కమిటీ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.